# నగరపాలక సంస్థ :: రాజమండ్రి

## ఇంజనీరింగు విభాగము

టెండరు నోటీసు నెం. 86 / 2010-11. తేది. 08-06-2010.

## స్వల్పవ్యవధి టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులను నిర్వహించుటకు సీలు వేసిన టెండర్లు రాజమండ్రి నగరపాలక సంస్థ కమీషనరు వారిచే లేక వారిచే అధికారము పొందిన వారిచే దిగువ నుదహరించిన రీతికి టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు ది. 15-06-2010 వ తేదీ మధ్యాహ్నం గం॥3.00ల వరకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం గం॥3.30 ని॥లకు హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షమున లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

టెండర్ల షెడ్యూల్లు ఖరీదు మరియు 1శాతము (అంచనా విలువపై) ధరావత్తు సొమ్మును నగరపాలక సంస్థ ట్రెజరీ నందు చలానా రూపంలో గాని లేక డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించుటకు మరియు దరఖాస్తులు చేయుటకు ఆఖరి తేది. : 14-06-2010

టెండరు షెడ్యూల్లు ఇచ్చు తేది. : 14-06-2010

## టెండరు షరతులు

1. నిర్ణీత కాలంలో రాని టెండర్లు నిరాకరించబడును.
2. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిశీలించబడవు.
3. ఏ విధమైన నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు, కాలపరిమితి దాటిన డ్రాఫ్టులు మరియు చెక్కులు అంగీకరించబడవు.
4. టెండరుదారుడు విడి విడిగా ఐటములకు రేట్లు కోట్ చేయనవసరము లేదు. టెండరుదారుడు పని చేయుటకు అంగీకారము - అంచనాల విలువలకు కానీ, హెచ్చు లేక తక్కువ శాతము అంచనా విలువ మొత్తము రేటుపై కోట్ చేయవలెను. అంకెలలోను, అక్షరాలలోను విడి విడిగా వ్రాయవలెను.
5. ఏ కారణము చెప్పకుండగనే ఏ ఒక టెండరునైనను గాని లేదా అన్ని టెండర్లను గాని తిరస్కరించుటకు నగరపాలక సంస్థకు హక్కు గలదు.
6. టెండరుదారుడు అంచనా రేట్ల కంటే 25 శాతము మరియు అంతకంటే ఎక్కువ గాని అనగా తక్కువలో ఎక్కువ రేట్లు వేసిన వారి టెండర్లు కూడా ఆమోదించబడును. కాని 25 శాతము రేట్ల కంటే తక్కువ పైబడిన వేసిన టెండర్లకు అంచనా విలువకు 75 శాతము విలువకు గల తేడా మొత్తమును ఒప్పందకాలమున (అగ్రిమెంటు టైములో) అదనపు సెక్యూరిటీ డిపాజిట్ గా డిమాండు డ్రాఫ్ట్ రూపంలో గాని నగదుగా గాని కార్పొరేషన్ ఆఫీసు ట్రెజరీలో చలానా రూపంలో గాని చెల్లించవలెను.
7. కాంట్రాక్టరు టెండరు షెడ్యూల్లు కొనుగోలు చేయునప్పుడు అంచనా విలువపై 1 శాతము ధరావత్తు సొమ్మును అప్లికేషన్‌తో పాటు దాఖలు చేయవలెను. సక్సెస్‌ఫుల్ టెండరుదారుడు 1.50 శాతము ధరావత్తు సొమ్మును అగ్రిమెంటు సమయమున విధిగా చెల్లించవలెను.
8. టెండర్లు రాని కాంట్రాక్టర్లకు ధరావత్తు సొమ్ము టెండర్లు పరిష్కరింపబడిన తదుపరి మాత్రమే రిఫండు చేయబడును.
9. సవరింపబడిన టెండరు నిబంధనలననుసరించి వర్క్సు కాంట్రాక్టు చెల్లింపులపై సేల్సు టాక్సు కాంట్రాక్టు బిల్లుల నుండి మినహాయించబడును.
10. టెండరు షెడ్యూల్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీన అనివార్య కారణముల వలన కార్యాలయము సెలవు దినముగా ప్రకటించబడినచో మరుసటి రోజున అదే స్థలము, సమయములలో స్వీకరింపబడి అదే రోజున, అదే సమయములో టెండర్లు తెరువబడును.
11. టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపుటకు గాని / స్వీకరించుట గాని జరుగదు.
12. టెండరు షెడ్యూల్లు ఖరీదు తిరిగి యివ్వబడదు. మరియు షరతులతో కూడిన టెండర్లు ఆమోదించబడవు.
13. 5 శాతము హెచ్చు రేటుకు దాఖలు కాబడిన టెండర్లు నిరాకరించబడును.
14. టెండరు పనికి అవసరమగు స్టాండర్డు మెటీరియల్సు కాంట్రాక్టరు స్వంత బాధ్యతపై సమకూర్చుకోవలెను.

| వ. నెం. | పని పేరు | అంచనా విలువ రూ. | ధరావత్తు రూ. | టెండరు షెడ్యూల్ ఖరీదు రూ. | అర్హత | కాలపరిమితి |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1. | 17వ డివిజను యు.ఎల్.సి.ఎమ్. మున్సిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలులో 1తరగతి గదికి ఎలక్ట్రికల్ వైరింగు చేయుట. | 14,000/- | 140/- | 50/- | 'ఎ'లేదా'బి' గ్రేడు ఎలక్ట్రికల్ లైసెన్సు కలిగిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు | 15రోజులు |
| 2. | 13వ డివిజను గాంధీపురం-3 మున్సిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలులో 2తరగతి గదులకు ఎలక్ట్రికల్ వైరింగు చేయుట. | 22,000/- | 220/- | 50/- | 'ఎ'లేదా'బి' గ్రేడు ఎలక్ట్రికల్ లైసెన్సు కలిగిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు | 15రోజులు |
| 3. | 16వ డివిజను శాంతిపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలులో 2తరగతి గదులకు ఎలక్ట్రికల్ వైరింగు చేయుట. | 22,000/- | 220/- | 50/- | 'ఎ'లేదా'బి' గ్రేడు ఎలక్ట్రికల్ లైసెన్సు కలిగిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు | 15రోజులు |
| 4. | 49వ డివిజను సుబ్బారావు నగర్ మున్సిపల్ కార్పోరేషన్ యు.పి. స్కూలులో 4తరగతి గదులకు ఎలక్ట్రికల్ వైరింగు చేయుట. | 40,000/- | 400/- | 50/- | 'ఎ'లేదా'బి' గ్రేడు ఎలక్ట్రికల్ లైసెన్సు కలిగిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు | 15రోజులు |
| 5. | 39వ డివిజను తుమ్మగుంట మున్సిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలులో 4తరగతి గదులకు అదనపుఎలక్ట్రికల్ వైరింగు చేయుట. | 50,000/- | 500/- | 50/- | 'ఎ'లేదా'బి' గ్రేడు ఎలక్ట్రికల్ లైసెన్సు కలిగిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు | 15రోజులు |
| 6. | ఆర్.టి.సి. కాంప్లెక్సు నుండి నాగుల చెరువు జంక్షన్ స్టేడియం రోడ్డువరకు గల సైడు లైటింగు & సెంట్రల్ లైటింగు పోల్సుకు రిపేర్లు చేసి, పెయింటింగు వేయుట. | 85,000/- | 850/- | 100/- | క్లాసు-5 సి.వి.లు | 15రోజులు |

సం/- క. మాణిక్యరాజ్,
కమీషనరు,
నగరపాలక సంస్థ, రాజమండ్రి.

నకలు:
నోటీసు బోర్డునకు.
గౌ॥ మేయరు గారి టేబులుకు,
గౌ॥ డిప్యూటీ మేయరు గారి టేబులుకు.
గౌ॥ స్టాండింగు కమిటీ చైర్మన్ గారి టేబులుకు.
కమీషనరు గారి టేబులుకు.
సూపరింటెండింగు యింజనీరు గారి టేబులుకు,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు గారి టేబులుకు,
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ యింజనీరు 1, 2 & 3 గార్ల టేబుల్సుకు.
మేనేజరు గారి టేబులుకు.
అర్హత కలిగిన కాంట్రాక్టర్లుకు,
నగరపాలక సంస్థ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంటుకు.

// నకలు అనుమతితో //

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
నగరపాలక సంస్థ, రాజమండ్రి.